# తెలుగు వెలుగు

తొలి తెలుగు పండగ ఉగాది
మలి పండగ  మన శ్రీరామ నవమి
వినాయక చవితికి చేసే ఉత్సవాలు
కృష్ణాష్టమికి వేసే చిన్ని కృష్ణుని అడుగులు
దసరా తెచ్చే సరదాలు
దీపావళి కి వెలిగించె మతాబాలు
సంక్రాంతి కి వేసే రంగవల్లులు
శివరాత్రికి చేసే జాగరణలు
ఇంటింటా జరుపుకొనే
తెలుగు పండగల సంబరాలు
మనోహరమైన నాట్యం
మధురమైన సంగీతం
మరిపించే సాహిత్యం
మన తెలుగుదనం గొప్పదనం
కోనసీమ కొబ్బరితోటలు
రాయలసీమ రాజసాలు
తెలంగాణ తెచ్చిన ప్రతిభలు
ఆంధ్రదేశపు ఆనవాళ్ళు
అమెరికాలో ఆంధ్రులం
ఉద్యోగరీత్యా అమెరికన్లం
అడుగడుగునా చేసే ప్రయత్నం
తెలుగుజాతికే కావాలి గర్వకారణం

-- కోవెల వసుధ